శ్రీ

# రాసభ విలాసము.

ఇది,

బ్రహ్మపుర నివాసి

## గాదె శ్రీజగన్నాథస్వామి

ప్రణీతము.

మొదటి కూర్పు 500 ప్రతులు.

గీ. పాఠశాలలకుపయోగ • పడఁగ సులభ
శైలి నీతిబోధక మయి • గ్రాలునట్టి
రాసభవిలాస కోశమున్ • వ్రాసినాఁడు
గాదెకులజుండు శ్రీజగ • న్నాథ సుకవి.

ఇచ్ఛాపురము:
శ్రీ స్వేచ్ఛావతీ ముద్రాక్షరశాల.
1911.
వెల 2 అణాలు.

మనకు బలభద్రపాత్రుని శ్రీరామకృష్ణ
కు బహుమతి ఇచ్చితిని. 28/10/192

# పీఠిక.

B. Krishnamurty

ఈ చిన్నిపొత్తంబు మత్తిల్లి కొఱలు కూయు రాసభతుల్య చారిత్రుల కుసుత్తలపాటును వారికాప్తులైనట్టి బాలిశాథములకు దుర్భరవిషాదంబునుఁ గల్పించుటయేకాక, దుర్వినీతులకు సన్మార్గ ప్రబోధకంబై దుర్మదాంధులకు గర్వోద్ఘాటనాంజనంబై గురునిందాభినందనులకు శల్యగతశరంబై పండితమ్మన్యులకు శృంగభంగంబై మఱియు విబుధ జనమనోరంజకంబై యాచంద్రతారార్కముగా నభివర్ధిల్లుఁ గాత!

దీనినుదారచిత్తులై విద్యాశాఖవారు పరిగ్రహించి పాఠశాలలకుఁ బెట్టించి కృతికర్తను హెచ్చరించి యేతత్ఫక్కి గ్రంథములు మఱికొన్ని రచింపఁ జేయించెదరను నమ్మకముతో వారికి నానమస్కృతులర్పించుచున్నాఁడను.

హ. గోపాలరావు,
ఉపాధ్యాయుఁడు.

తే. ఇట్టి కృతులెన్నియో కల ♦ వింగిలీషు
భాషలోఁ గాని మనదేశ ♦ భాషలందుఁ
గాన మాలోపమును దీర్పఁ ♦ గడిగివాడఁ
దప్పులున్న నన్మన్నించు ♦ టొప్పు మీకు
సరసమతులార విద్యా ప్ర♦చారులార.

తే. కృతిని రచియింపుమని హెచ్చ♦రించు హితుల
నర్థిఁ బీఠిక వ్రాసిన ♦ యాప్తు వెండి
తగ నభిప్రాయములిడు సు ♦ దారమతుల
నెంచి మద్గురువర్యుల ♦ నెలమిఁ గొల్తు.

25-6-1911.
బరంపురము.

బుధజనవిధేయుఁడు,
గాడె - శ్రీ జగన్నాథస్వామి.

# Testimonials.

**P. S. Ramamoorty, B. A., L. T.**
*Camp* SANTAPETA, BERHAMPUR.
*Ganjam District.*

MADRÂS,
Bombay House.
**Triplicane. 30-5-11**

*M. R. Ry* **Gade Sri Jagannadhaswamy**
**Pantulu Garu.**

*Sir,*

Many thanks for your kindness in asking me to go through your manuscript booklet 'Rasabha Vilasam.' I have done it with great pleasure, you have attempted and that, successfully at an easy and running style. The way in which you have drawn general inferences of truth from particulars (use of 'Arthantaranyasam') is really admirable. This is how the book is made to embody very important morals; especialy that of obedience to one's teacher or guru. In these days when boys are generally accused of disobedience to their masters and elders your booklet is of peculiar importance as tending to stimulate this all essential quality of obeying them.

I believe that your attempt will be highly appreciated by the public in general and by the educational department in particular. I am of opinion that it may with great advantage be introduced as a TEXT-BOOK in our High School classes.

Wishing you all success.

*I am,*
*Sir,*
*Ever Yours Sincerely,*
P. S. Ramamoorty.
*1st Assistant Teacher.*
Madras.

అయ్యా!

మీరు వ్రాసిన 'రాసభ విలాసము' నేనును, నా మిత్రులును గాంచి యమితానందము నందితిమి. ఉపమార్థాంతరన్యాసములు విచ్చలవిడిగాఁ జొన్పి కొన్ని నీతుల బోధపఱచినారు. అందు గురుదూషణ శిష్యులకుఁ దగదను నీతి సరసముగాఁ గఱుపుటవలనను, శైలి సులభముగా నుండుటవలనను బాఠశాలలకుఁ బోవు విద్యార్థులకు నుపకరించునని నా నమ్మకము. ఇట్టి పుస్తకములాంగ్లేయ భాషలోనున్నవి. కాని మనభాషలోఁ దఱుచుగాఁ గాన్పింపవు. కావున నీపుస్తకము ఆంధ్ర భాషాభిమానులెల్లరు నాదరించుట యుక్తమని నాయెన్నిక.

30-5-11.
బరంపురము.

ఇట్లు
తాపీ-ధర్మారావు, బి. ఏ.
కల్లికోట కాలేజి యుపాధ్యాయుఁడు.

అయ్యా!

మీపుస్తకము చూచి యానందించితిని. పంచతంత్రములోని కథవలె మీ రాసభకథయుఁ జమత్కారముగా రచింపఁ బడినదనియు శైలి సరసముగా నున్నదనియుఁ జెప్పఁగలను. ఈపుస్తకము స్కూలు బాలుర కుపయోగించిన లాభ ముండునని నా నమ్మకము.

5-6-11.
ఛత్రపురము.

మంగు-శ్రీనివాసరావు, బి. ఏ.

ఆర్యా!

ఇవ్వృత్తంబున 31 పద్యంబునఁ "గర్ణపర్వము గాగ" ననియును 63వ పద్యంబున "సుయోధను కథమె నిదర్శనంబ" నియును జేర్కొనుటం జేసి నాకుం జూడ శ్రీమహాభారతాంతర్గత కర్ణపర్వమునం గల 'హంస కాకీయోపాఖ్యానము' దలపునకు వచ్చుచున్నయది. ఇంచుమించుగా నిక్కథవు 'హాయము హంసము'గాను 'ఖరము కాకము'గాను బోల్పఁదగును. గురునింద గర్హితంబనునీతిఁ దెల్పు తావకకృతి విబుధ జనానందకరంబై కరంబు ప్రాపుం గాత!

15-6-11.
ఇచ్ఛాపురము.

శంబరాతు-జగన్నాయకులుఁడు.
ఎస్. ఎస్. స్కూలు తెలుఁగు పండితుఁడు.

సుధీనిధీ!

భవద్విరచితంబగు "రాసభోపాఖ్యానంబు" సాంతంబుగఁ జూచి యేమందానందంబునొంది పద్యంబొండు పనిపితి.

ఇట్టి కల్పనాకథానకంబులు గల వేనవేల గ్రంథంబులఁ దమచే రచియింపఁ జేసి తెనుఁగుమలమున లోకములోని దుర్బుద్ధులగు దేవానాంప్రియుల కునార్యవంబు డిండింపఁ జేయు గాఁవయని శ్రీయఃపతిని వేఁడుచున్నాఁడను.

శా. విఖ్యాతోన్నత సూక్ష్మకల్పనకథా ♦ విజ్ఞాన సందర్భ సౌ
ముఖ్య ప్రౌఢ్యతి శబ్దయుగ్విలసిత ♦ ప్రాశస్త్యంబు నీ రాసభో
పాఖ్యానంబునుగాంచి కాకవులు గ♦ర్వంబెల్ల మాలంగవే
సఖ్యంబున్ బొనరింత్రు సత్కవుల ద♦చ్ఛాత్రత్వము న్గాపుచున్.

24-6-11.
బరంపురము.

ఇట్లు కవిజనహితుఁడు
లింగము - తమ్మయ్య.

---

## శుద్ధపత్రిక.

| పద్యసంఖ్య | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 9 | బుట్టెగాలిగాఁడు | బుట్టుగాలిగాఁడు |
| 13 | సాకిన్ | సాకెన్ |
| 16 | బెహారి | బేహారి |
| 22 | పోనీ జాతి | పోనీజాతి |
| 31 | జడులకుఁ | జడులకును |
| 45 | వేబాసి | వేపాసి |
| 49 | బెట్టినవంత | బెట్టినయంత |
| " | గూతులు | గూతలు |

11, 20 22 28, 29, 44 పద్యములలోఁగల 'వాని' యను సర్వనామమునకు 'దాని' యని చదువుకొనవలయును.

శ్రీ రస్తు.

# రాసభవిలాసము.

## ఏకాశ్వాసము.

చ. సరసవచోవిశారదులు • సంస్కృతసాహితిసార్వభౌములౌ
నిరుపమమేధగల్గిన మ • నీషులె జంకుదు రట్టిపట్లఁగే
సరివెలితోలు కప్పుకొని • వచ్చినరాసభ మట్టు లౌర! మీ
దరయక లక్ష్యలక్షణము • లష్టవధానము సల్పఁ జెల్లునే?

సీ. తగినంతపాండిత్య • ధనము లేకుండి యే
సభ కెక్కువాఁడె రా • సభము చూడ
శ్రుతిశాస్త్రవాసన • స్ఫూర్తి లేకుండి యే
సభ కెక్కువాఁడె రా • సభము చూడ
చకచక భాషింప • శక్తి లేకుండి యే
సభ కెక్కువాఁడె రా • సభము చూడ
ప్రస్తుతలోకాను • భవము లేకుండి యే
సభ కెక్కువాఁడె రా • సభము చూడ

తే. విద్దెబుద్ధియుఁ జెప్పెడి • పెద్దవారిఁ
జాల నిరసించువాఁడె రా • సభము చూడ
తప్పుతడకలతోడ గ్రం • థములు వ్రాయ
సాహసించెడివాఁడె రా • సభము చూడ
బాలమతులార! చిరకీర్తి • లోలులార!

క. తల బిరుసుతనము మిక్కిలి
గలతనశిష్యులకు బోధ • గావింపఁగ వా

గల రావించియు; నొకగురుఁ
డెలమిని నై పద్యయుగము • నేర్పడఁ జదివెన్. 3

తే. వానిలో నొక్కగడసరి • ప్రథమపద్య
భావమును మాకు నెఱిగింప • వే వదాన్య!
యని యడుగ నాయుపాధ్యాయుఁ • డల్లన నగి
యెల్లశిష్యులు వినఁగఁ దా • నిట్టు లనియె. 4

తే. వత్స! చూడ నీ పీపద్య • భావ మెఱుఁగ
వలన నాకు నచ్చెరువయ్యె • నైన వినుము
రాసభవిలాస మను నొక్క • రమ్యగాథ
గలదు దానఁ దద్భావంబు • తెలియఁదగును. 5

## కథాప్రారంభము.

చ. కల దొకదొడ్డపట్టణము • గౌడజనాంతమునందు; నాపురిన్
వెలఁగుదుఁ బెక్కుగాడిదలు; • మేయుచు నయ్యవి రేఁబవళ్ళు వా
డలఁ దిరుగాడుచుండు నిక • టంబుగఁ గూయుచు వింతవింత క్రీ
డలఁ బచరించుచుండుఁ గడు • డంబుగఁ జూపఱు లెల్ల నవ్వగన్. 6

క. కామ్యగముల వాగ్ధోరణి
కామ్యగముల కృతులకాత్మ • నలరుదు వేడ్కన్
బామరులును సోమరులుం
బామసులై కాలయాప • న మొనర్తురు సదా. 7

తే. శాఖికాభేదమునె కాక • జాతిభేద
మును గణింపక మెలఁగు నా • ప్రోలిగాలి
గాంద్రలో నొక్కటియు రెండుఁ • గాక పెక్కు
తెగలువర్ధిల్లుచుండు నా • తెగలయందు. 8

క. గాడిదకు నల్లకంచరి
గాడిదకును బుట్టెడాలి • గాఁ డొక్కఁడు తాఁ
గూడి యొకమేలుతేజిని
వేసరితోను జెప్పఁగొనుచు • విద్యలు తనకున్. 9

ఉ. గాడిదపిల్లకోమలము • గాంచి స్వజాతిదిగా భ్రమించి తత్
వేడినవిద్దె లెల్లఁ గడు • వేడుకతోడుత నాహయంబు నా
న్రేడులు దాక నేరుపుచు • నీడును మీఱినవెన్క వానిఁ దా
గాడిదపట్టిగా నెఱిఁగి • క్రన్నన దోలఁగఁ జూచి యిట్లనున్. 10

తే. బాలరాసభమా! నీవు • గాలిగాండ్రి
యందు నధికుండవై యుండు • మస్మదీయ
కృపకుఁ బాత్రుండవై యుంట • నింక వెడలు
మంచు దీవించి వానిఁ బు • త్తెంచె వేసను. 11

తే. అంత ఖరబాలకము విడి • యశ్వగురుని
స్వేచ్ఛఁ జరియించుచుండ వీ • క్షించి కర్తఁ
డైనయొక డాబుగాఁ డను • నట్టిచాకి
దానిఁ దరిఁజేర్చి పెంచె నా • దరము మీఱ. 12

క. బట్టల మూటలతోడను
గట్టెలమోపులను మోయఁ • గాఁ జేయుచు నా
దిట్ట యగుగాలిగానిని
గొట్టుక తిట్టుక యాచాకి • గూర్మిన్ సాకెన్. 13

తే. కూడు లేక త్తవాంటటఁ • గొన్ని నాళ్లు
గాలిగానితో నాడాడు • గాఁడు నుండి
యెలమి సత్తితోఁ గృష్ణలీ • లలను సలుపఁ
జొచ్చె మాము కీసంగతి • సారదిఁ దెలిసె. 14

తే. వెంటనే యాతఁ డల్లుని • నింటనుండి
వెడలఁ గొట్టింప వాఁ డొక్క • వీటి కేగి
పిదపఁ దనగాలిగానిఁ దె • ప్పించుకొనియు
నచటఁ గొన్నాళ్లు వసియించు • నవసరమున. 15

ఉ. అచ్చటిపెద్దబేహారి ధ • నాఢ్యుఁడు సుంకరి లచ్చిగానితో
హెచ్చుగఁ జాకి మైత్రి ఘటి • యించి ఖరంబును బెంచలేక దా
నిచ్చెను 'బెగ్గపోని' యని • యెంతయు బొంకుచు లచ్చిగానికిన్
మచ్చటుగాఁగఁ గొన్నిదిన • ముల్ భరియించెను వాఁడు భ్రాంతుఁడై. 16

తే. ఖురములకు నాళ్లు దగిలించి • సరసమైన
జీను మూపున వేయించి • చిత్రపటము
నెమ్మిఁ దీయించి ఖరము తా • నమ్మఁజూపెఁ
బెద్దబేహారి యెంతటి • జేల యొక్కఁడు! 17

ఆ. పూర్వజనన సుకృత • మూలంబునను ధూర్త
గార్దభమున కిట్టి • ఘనత రాఁగ
దాన నద్ది మఱచెఁ • దనజన్మకథ నౌర!
కలిమి యెంతమఱుపు • గలుగఁ జేయు. 18

ఆ. ఎన్నఁడాబుగాని • యింట నుండినదాని
కంటె లచ్చిగాని • యింటనున్న
తరిని మంచితిండి • దొరకిన కతమునఁ
గాయ మెట్లుఁ బెంచె • గాలిగాఁడు! 19

క. తెగబలసి యుంట నయ్యది
తెగనీల్గుచు వాడ వాడఁ • దిరుగుచు నటఁ దా
నగపడిన యెల్లమృగముల
మగఁటిమి గలవానివోలె • మార్కొనుచు మదిన్. 20

సీ. ఒకమాఱు సకలింప • నుంకించి యశ్వంబు
తనపాటి కా దని • తలచి యలరు
నొకసారి ఘీపెట్ట • నుంకించి ద్విరదంబు
తనసాటి కా దని • తలచి చెలఁగు
నొకతూరి గాండ్రింప • నుంకించి వ్యాఘ్రంబు
తనకీడు కా దని • తలచి పొంగు
నొకపరిగర్జింప • నుంకించి సింహంబు
తన కెన కా దని • తలచియుబ్బు

తే. నిట్లె ఘనసత్వముల నెల్ల • నీసడించి
యధికగర్విష్ఠమై పట్న • మందుఁ దిరుగు
హారులఁ గయ్యంబునకుఁ బిల్చు • నౌర గాలి
గాని కెంత చేసెను లచ్చి • గాని ప్రోడ!

శా. పోనీ జాతితురంగ మంచు మమతన్ • బోషించు చట్లొక్కెడన్
వానిన్ బేహరి తా నెఱింగి ఖరసం • తానంబుగా వెంటనే
న్యూనత్వంబున కోర్వలేక మృగమున్ • నాకెంపఁగాఁ జూచియున్
మానున్ జాకలివేఁడుకోలునను నా • న్నాళ్లట్లుపేక్షించుచున్. 22

ఉ. "చాకలి లచ్చిబేహరికి • సంగడికాఁ డటవాఁడు సాకఁగా
లేక యొసంగు గాడిద బ • లే! తనవాహన మంటు" యం చిటుల్
లోకులు చెప్పుకొంచుఁ దను • లోకువఁ జేయుఁడు నెట్టకేలకున్
గాకును జెంది వీడె నల • గార్దభమున్ విమలాంతరంగుఁడై. 23

ఉ. సుంకరి లచ్చిగాఁ డటుల • సొమ్ములతోఁ దను వీడనాడఁగా
సంకరరాసభంబు వెసఁ • జాకలిచెంతకుఁ జేరె నంత ని
శ్శంకతఁ దానిఁ గొంచుఁ దన • చానను వత్తను జూడఁ గోరి యా
రంభుఁడు తొంటివీటికిని • గ్రమ్మఱఁ జేరెను వెండి యత్తఱిన్. 24

తే. మామగా రత్తమాయలం • బడి తొలుతటి
ద్వేషమును వీడి యాతనిన్ • బేర్మి నింట
నుంచుకొనె నెప్పటివలె వాఁ • డుండ సాగె
నిల్లటిక ముంచుకొన నౌనె? • యల్లువాని. 25

ఉ. ముందటివోలె గార్దభము • మూటలు మోయఁగ నీక వాజిగా
నెందును జూచుకొంచుఁ భరి • యించెను జాకలి కొన్ని నాళ్లొగిన్
మందుఁ డొకండు దానివెల • మానుగ నిచ్చియు నుంచి బండికిన్
బొందుగఁ గట్టుచుండు నది • మొఱ్ఱోకమో యని లాగఁదీనతన్. 26

క. కుటిలఖర మొక్కదినమున
జటకాశకటంబు నీడ్వఁ • జాలక దానిన్
బటుతరశిలకుఁ దగిల్చినఁ
జెటాలున బండి విఱిగి • చెడుటయు వాఁడున్. 27

తే. బండికిని గట్టుటకుఁ జూడఁ • బనికి రాద
టంచు నామృగంబును వీడ • నదియు దాబు
గానియిలు సేరుకొనె వాఁడు • వానినల్ల
దుర్జనశ్రేష్ఠి కమ్మె నా • దుర్జనుండు. 28

తే. ఆటగుఱ్ఱంబు కైవడి • నాడ నేర్చు
బండెపుంగట్టుపట్టుల • పాఱ నేర్చు
నంచుఁ జాకి చెప్పినమాట • లాలకించి
మంచిమేత వానికిని బె • ట్టించుచుండు. 2

ఉ. తీరికయున్న వేళలను • దేవపదీయుచుఁ గూనిరాగముల్
వారకవీశులన్ దిరుగఁ • బౌరులమెప్పును బొందఁగోరి, యొ
వ్వారికినిల్లైతో మఁగద • వారిపవిత్రవర్తన యుక్తమంచు ని
ష్ఠూరుణిలేనిచో ఖరము • దానిటు గూయుచు సంతసించునే. 3

క. వేడుకగ బొక్కిడబ్బా
గాడిదతో కకును గొంటి • గాండ్రిగిఁ గట్టెన్
మోడిగనది తిరుగాడును
వాడలజడులకుఁ గర్త • పర్వముగాగన్. ౪

క. కూసెడి గాడిదమందన్
మేసెడి గాడిదలనెల్ల • మిడుకఁగఁ జెఱచున్;
నాసామెత సార్థకపడ
రాసభబాలకుల నెల్ల • రఁజెఱపఁదొడఁగెన్ ౫

తే. మఱియుఁ దొల్లింటికంటె నా • మొఱకు మెకము
పాత్రరించియు గోవిందు • పురము చెంత
మెలగు నొక పెద్ద గాడిదన్ • వలచె నౌర!
మృగములకు నీతివర్తన • మెట్టులబ్బు? ౬

క. తను గన్న వారియిష్టము
గొన కుండిన మానెఁ గాని • కూడఁగ నగునే?
తనకంటెఁ బెద్దదానిని
గనుగొనునే వయసు వాడి • కామాంధుఁడిలన్. ౭

క. ఈసంగతి దా నెట్లో
కాసంత యెఱింగి ఘోట • కము శిష్యుని నా
రాసభముఁ బిల్చి యది కడు
దోసం బని చెప్పెఁ బాల • పూరం బపయున్. ౮

క. నా కితఁడు సెప్పవాఁడా
నాకంటెను విద్యలందు • నను ఘనుఁ డౌ యం
చా కేసరి గురుదూషణ
పాప్రికటముగఁ జేయ జొచ్చె • ధనుపతికిన్నేన్. 36

గీ. వృథగఁ దను నిందచేయు నా • మృగముకతన
నాయమాయక ఘోటకే • మంత సొక్క
నాకు చని యోరి! గురువైన • నన్నుదూఱ
చుంటి వని యంటి నీ కది • యొప్పునొక్కొ. 37

చ. గురుఁడు దెటువంటి వాఁ డయినఁ • గూడదు దూషణచేయ దానిచే
దొరఁగు యశంబు పుణ్యమని • తొల్లిఁటి పెద్దలుసెప్ప విందు నీ
తరణిఁ జరింపఁ జూచెదవె! • కర్తవులాభ మదేమొ నీవు లో
నరయుము! నాశ మంద వలె • యల్పవచస్కుఁడ వైన బాలకా. 38

క. నావిని రోసము తోఁ నది
నీవా నాగురువు నాకు • నెఱి నైజముగా
యావద్విద్యలు వచ్చెను
నీవాచాలత్వ మింక • నెఱపకు మయ్యా. 39

ఉ. ఏరికి నేరు దేశికులొ • యేర్పడఁగాఁ దెలియంగవచ్చు వి
ద్యారసికుండు మాయొడయుఁ • డాతనివద్దకు వచ్చి తేనియున్
దీరుమ నీవివాద మని • దిట్టరియై పచరించి గాలిగాఁ
డారసికాగ్ర్యసన్నిధికి • నశ్వముఁ దోడ్కొనిపోయి యిట్లనున్. 40

తే. వింటిరే! తాను గురుఁ డంట • విద్య లెల్ల
నితనివద్ద నేర్చితి నంట • నింతకంటెఁ
గలదె! విపరీత మెందైన • ఖ్యాతికొఱకుఁ
జెప్పుకొన్నలోకులు విశ్వ • సింత్రె! స్వామి. 41

క. నాతోఁ గదమును వేయుచుఁ
జాతురినై పరుగులెత్తు • శక్తియుఁ గలదే
నీతఁడిని జూపె పిమ్మట
నేతిహసనైనఁ జెప్ప • నీ యని మఱియున్. 42

తే. లచ్చిగా నింటఁ దనకును • హెచ్చుగాను
జరుగుచున్నాన మెల్ల నే • కరవు నెట్టి
చెనటిఖర మాత్మసంస్తుతుల్ • చేసికొనుచుఁ
జాలవఱ కశ్వగురునింద • సలుపఁ జొచ్చె.

క. ఖరముదొర ఖరముకూఁతలు
పరిపాటిగ నచ్చి వానిఁ • బ్రస్తుతిచేసెన్
విగసులకడ కేగిన బుధ
వరులకు ఘటియింప కున్నె? • పరిభవ మెట్లున్.

మ. అవమానం బటు చెంది ఘోటకము తా • నచ్చోటు వేబాసియిం
త విచారింపక చేర్చినందులకు వి • ద్యల్ నేర్చి యీగాలిగాఁ
డవనీతుం డయి యెంత చేసెఁగద రా! • యంచున్ గడున్ ఖేద మం
ది విశేషించియుఁ దన్నుదా ననుకొనున్ • దీనత్వ మేపాఱఁగన్.

ఉ. ఈడును జోడు కా దనచు • నీగతిఁ గొన్నిదినాలు పుచ్చి తా
నోడినవానివోలె గురు • వూరక యుండఁగ నంత కంతకున్
గాడిద కన్నుగానకయె • కాలులు కూయుఁడు; నోర్వలేక యా
గాడిద పేరు మాప హరి • కంకణమున్ ధరియించెఁ గ్రుద్ధుఁడై.

క. పగఱ తెగనీల్గి మాటికి
జగడించుచు నున్న తఱిని • సహనము పేరన్
దగ దది యూరక యుంటన్
మగటిమి నిజముగఁ గలట్టి • మానధనులకున్.

క. అని హయ మీరీతిని జిం
తన గావించి ఖరశిష్యు • దగ్గఱికిని దా
జని నీవెడకూతలు మా
నిన సరె లే కున్న నింక • నీపాగ రణఁతున్.

ఉ. ఎట్టెటొ నాల్గుపాదములు • నేర్పడఁ బెట్టిన నంతమాత్రనే
మిట్టి పడంగనేల నిను • మించెడి యుత్తము లెంద ఱేని యీ
పట్టణమందునుం గలరు • వారలతోఁ గలహింప నేల! నీ
గుట్టును మట్టుపెట్టఁబోకుఁ • గూతలు కోతలు మాను దుర్మతీ.

క. నీవలెనె రెండు పిల్లులు
కావరమునఁ బెద్దపులుల • కంటెను దామే
భావింపఁగ శూరులమని
వావిరిఁ జెప్పుకొని శృంగ • భంగముఁ జెందెన్. 50

క. నాకడకు నీవు రావో
నాకడవిద్యలను నేర్చి • నావో లేదో
లోకు తెఱుంగుదు నేటికి
నీకొట్లాట నడువీధి • నిజమగునటరా. 51

తే. తల్లికిం బట్టురా వసం • తంబు నాఁగ
గురుని నను ధిక్కరింతువు • కుశీబుద్ధి!
నాడు కొట్టినదాబులు • నేడు నూపు
లేనిచోఁ బొమ్ము పురివీడి • కాన కింక. 52

తే. అనుఁడు నీ కేమి చెప్పితి • వయ్య నాకు!
గదము వేసినవేళలఁ • గల్గుదోష
ములను గొన్నింటి దిద్దితి • తెలియ నింత
మాత్ర గురు వౌదు వే? సాధు • ఛాత్రదూర! 53

తే. కదములో లొట్లు తీర్చుటే • కాదు నీదు
కృతులఁ గల్గినలోపంబు • లెన్ని యేని
చూపి దిద్దితి నింకను • జూపగలను;
అన్యత మాడకు మోరి నీ • యాయు వడఁగు. 54

క. ఈరీతి ఖరముఁ దేజియుఁ
బోరాడుటఁ జూచి వానిఁ • బోరున్ మాన్పన్,
దారిని జను నొకతగువరి
యారయఁ దా నిట్టు లనియె • నామృగములతోన్. 55

గీ. మీర లీగతి నూఱక • పోర నేల
చెప్పెద నొకయుపాయంబు • చిత్తగింపుఁ
డిరువురుఁ గలసి యొకగంట • పరుగు లెత్తుఁ
డేరు దూరంబు పోదురో • వారె ఘనులు. 56

క. అని యతఁడు చెప్పదానికి
ఘనమున ముద మంది యవ్వి • మనలోపల నో
డినవా రటవికిఁ బోవలె
నని పందెము లొడ్డుకొంచు • నతి రభసమునన్. 57

గీ. పరుగిడఁగఁ జొచ్చె నందులో • ఖరము పావు
గంటదనుక నాకేసరి • వెంట నంటి
పోఁగలిగెఁ గాని పిమ్మటఁ • బోవ లేక
వెనుకఁ బడి యెల్లరును జూడ • వీగె నంత. 58

చ. అరయఁగ రాసభంబునకు • నన్వయదోషము గల్గి యుంటఁ ద
చ్చరణము లెట్లు వంకరయి • చక్కఁగ నుండవు నడ్చునప్పుడే
పొరిఁబొరిఁ దొట్రుపాటుపడుఁ • బో యిక వేఁగఁ జెప్ప నేటికిన్
బరుగిడువేళ నామైకము • పాటులు చూచియుఁ దీఱఁగావలెన్. 59

క. తలఁ ద్రిప్పుకొంచుఁ గన్నుల
బలే యొగురవేసికొంచు • వాసిగఁ బురివా
డలఁ గూయుచు మెలఁగుఁడు నా
ఖలఖరమును నెల్లవారుఁ • గడుఁ దిట్టు చొగెన్. 60

క. గెలిచినకేసరి మెడలో
పల మేలూపదండ నొండు • వైచియు దానిన్
బెలుచఁగఁ బొగడుచుఁ బురి వీ
థులఁ ద్రిప్పిరి ధూర్తమృగము • దుఃఖింపంగన్. 61

తే. పందెమును వేసికొనుగతి • వనికిఁ బోక
ప్రోల నిల్చిన తుంటరి • గాలిగానిఁ
గరుణ విడనాడి పౌరులు • తరిమి రకట
దొరయ కుండునె? గుణవిరో • ధులకుఁ జేటు. 62

తే. అట్ల యడవులపా లయ్యె • నాఖరంబు
పూర్తిగా గోటు విడ దయ్యెఁ • బుట్టెఁ బుట్టు
బుద్ధి పుల్లలతోఁ గాక • పోవు నెట్లు!
ధం సుబోధకథయె ని • దర్శనంబు. 63

క. ఘనసత్వభీతిసంగతి
ననయము దిగు లందు చుండి • యది యటుకొన్నా
ళ్లను జలుపుటయును నొకదిన
మున దైవగతి మృతసింహ • మును బొడఁగాంచెన్. 64

గీ. కాంచి తత్కళేబరముఁ లో • నెంచు నిట్లు
దీనిఁ దొడుగుకొనిన నిటఁ • దిరుగు నాకు
నడవిమృగములవలనిభ • యంబు దొరఁగు
నంచు నటు లాస్థ నది దాల్చి • కొంచముఁ జెలఁగు. 65

చ. నిజముగ సింగ మంచు నది • నెమ్మది నమ్ము మనస్సుజంబునుగ్
గజగజలాడుచా ఖరము • గన్నమువా దవ్వుదవ్వునుండి రమే
వృజినవుభీతిఁ జావుపను • గట్టు మనుఁటను జూచి గూస్తంగా
వృజనమృగంబు పొంగి కడు • నేపు వహించియుఁ దొంటిసింహ్కాదాస. 66

క. మదిమది నుండఁగ నేరక
రొదరింపక పొలుమేటి • మృగములనైనన్
బెదరించు చుండెనూతన
పదవీవైభవము నమ్మి • బాలకులారా? 67

చ. అటువలెఁ గొన్ని నాళ్లుఁజన • నంతటనొక్కదినంబునందు న
య్యటవిపథంబుఁబట్టి యల • యశ్వము పోవఁ దటస్థ మాటనున్
గుటిలఖరంబు దాని గని • గొబ్బునఁ బైఁబడి హుంకరించనం
తట హరి పాఱఁజూచియును • దా ఖరరావము వించు నాగుమెన్. 68

క. కేసరి యిదియని యెంచితిఁ
గేసరియే యైన నిట్టి • కేకలిడునె? మా
రాసభమే యీవిహా నా
కేసరి కానోపునంచుఁ • గేసరి తనలోన్. 69

తే. తలచి హార్యంబు చేపట్టి • నిలచి యదియుఁ
బాఱఁజూచిన ఖర మంతఁ • బాఱఁజూచెఁ
బాడుగాడిద గుట్టెల్లు • బయటఁబడఁగ
నవ్వుకొంమను దనదారి • నడిచె హయము. 70

తే. దూరమున నుండి యీసమా • చార మెల్ల
నరసి యొకజంబుకము తన • యాత్మబంధు
వితతి సమకూర్చుకొని వచ్చి • పెంకె ఖరముఁ
బట్టుకొనిపోయి తమవ్యాఘ్రి • పతికడ కొగి.

క. ఓసామి! వీఁడు గాడిద
కేసరివేసమ్ము దాల్చి • కినుకించె మిమున్
మీసెల వైనను మే మిదె
గాసిలిపడఁజేసి వీనిఁ • గడఁదేర్తు మనన్.

తే. అట్లు జరిగించుచే తన • కభిమత మని
తెలిపి పులి గాడిదచెలితో • లోలవఁజేసి
వెనుక వీపుచర్మము వొలి • పించె నట
మోసగాఁ డిలనశియించి • పోవ కున్నె?

క. చేసినయప్పుడు నవ్వుచుఁ
జేసెదరే కాని ఫలము చెందినవేళన్
గాసిలిపడి కుందుదు రని
రాసభకథ మనకుఁ దెల్పు • రహీనోబాలుల్.

క. దొరగు గురుదూషణాఘము
దొరగును వ్యభిచారముఖ్య • దోషము లెల్లన్
స్థిరమతితో నీరాసభ
చరితము పఠియించునట్టి • చదువరుల కిలన్.

క. ధర శాలివాహశకమునఁ
గగపురకరిచంద్రసంఖ్య • గడిచిన పిదపన్
జ్యేష్ఠగు విరోధికృద్వత్సరము
న రెండవ నెల నిది వ్రాసి • నాదను బేర్మిన్.